చిన్నకథ

రాగద్వేషాలు ★

నాటికి సుమారు వారం రోజులైంది. ప్రకాశం మంచాన్నిపడి జ్వరం తీవ్రంగా కాస్తూంది. అంత వరకూ ఏదో గప్పాలు, పుప్పాలు నైదాలుతో కడిపింది. కాని ఏవిధంగానూ కనికరించక పోగా తన్నే కలిగింది కాబట్టి కొత్తగా పరీక్షలు స్థానిక పట్టిన పెద్ద డాక్టరునిపెట్టి చికిత్స చేయిస్తూంది.

ఆ డాక్టరు రోజూ వచ్చి మూసి, మందులు, యింజక్షనులు యిచ్చి పోతున్నాడు. గుణం మాత్రం పీమంతగా కనిపించరేదు.

ప్రకాశం స్వభావమన్నబట్టి చాలా మన్మాలు, కాబట్టి, సమాజంలోకొంచెంగానైనా సానుభూతి సంపాదించుకోలేక పోయాడు. ఏదో స్నేహితులతో నైనారనే సాటి మానవుడినుండినే కోరే ఏ ఒక్క రిద్దరు ఉదారులోళ్ళు యిలు పొయులవారు ఎవ్వరూ ఆతని వైపు కన్నెత్తి ఎగాదిలుగా చూడ లేదు.

అతనికి శతలోకంలో యిద్దరే యిద్దరు ఆప్తులు అన్నలు సుమారు విద్యార్థులలోపున్న కల్లి, అన్యూ శరణ్యం లేక అక్కడే తల దాచు కొంటూన్న ఆతని తోబుట్టువు కూతురు లక్ష్మి. ప్రకాశానికి నాటికి నూరు పాళ్ళు విరుద్ధ తత్వాలు కలవాళ్ళు అయిద్దరూను. అయిద్దరే ఆతన్ని కపాడ్డికలూ కనిపెట్టుకొనేవారు.

కన్నకుమారుడు కాబట్టి ఆతల్లి ఆతని స్థితికి బాధ పడడం శోక సహజం. యింక లక్ష్మి— చాలా కిపరీత స్వభావం గలది. ప్రపంచంలో పున్న సామ కూలి అంతా ఆ అమ్మాయిలోనే వుంది. నేమ మామ కోసం అపిల్లి ఆతని తల్లి కంటే హెచ్చుగా ఆందోళన పడుతూంటేడి.

నిద్రాహారాలు సైతం విసర్జించి ఆతని కోసం చాలా శ్రమ పడుతూంటేడి. రోజూ ఆతని సంరక్షణలోనే తన కాలం గడుపుతూంటేడి.

అనేక జ్వరాలు చాలా తీవ్రంగా కాస్తూంది, ప్రకాశం ఒంటి మీద పృథువా లేని స్థితిలో వున్నాడు. డాక్టరు వచ్చి చాలా సేపు ఆతన్ని పరీక్ష చేసేడు. ఏవేవో యింజక్షనులూ అవీ యిస్తున్నాడు.

లక్ష్మి ప్రక్కనే నుంచొని చాలా ఆందోళనగా చూస్తూంటేడి.

డాక్టరు అభిప్రాయాలను సూక్ష్మంగా గమనిస్తూ లక్ష్మి కాంత సేవయాకఆందోళనలో, బాధతో డాక్టరు దిక్కు చూస్తూ 'డాక్టరుగారూ! నయమవుతుంది కదూ?' అని ఒక ఒక ప్రశ్న సూటిగా వేసింది.

డాక్టరు కొంచెం సేపు మౌనం వహించి చేతి రుమాలుతో నుదుటి మీద చెమట ఒత్తుకొని 'అవుతుంది తల్లీ! అవుతుంది. నాకిక్కి వంచన లేకుండా పని చేస్తున్నాను. రోగం చాలా విషమం దమైనదని' అన్నాడు.

డాక్టరు వద్ద నుంచి అటువంటి సందిగ్ధంతో కూడుకున్న సమాధానం వస్తుందని లక్ష్మి ఆసుకో లేదు. దానితో లక్ష్మి యింకా గాభరా పడింది.

మళ్లీ డాక్టరు దిక్కు చూస్తూ— 'డాక్టరు గారూ! మంచి మంచి మందులిచ్చి బతికించండి. మీరెంత కోరితే అంత యిచ్చుకొని మీబుణం తీర్చుకుంటాం!' అన్నదిఆత్రయత్నంగా ప్రపంచే కన్నీటిని తుడుచు కుంటూ.

లక్ష్మి హృదయాంత రాళం నుంచి ప్రపంచం కనిపించలేని బాధతో కూడు కొని వచ్చిన ఆవాక్యా లికి డాక్టరు హృదయం ఒక్కసారి ఎత్తికుదేసి నట్టయింది. ఒక్క క్షణం ఆయన కుపిరి తీసుకో లేక పోయేడు.

రెండు నిమిషాలు తడుకొని, ఆందోళనతో కూడు కున్న తిరునవ్వుతో ' మీ అన్నయ్యా అమ్మాయిగా!' అని ప్రశ్న వేసేడు డాక్టరు.

అవ్యక్తమైన గాభరాతో అరుణా రుణం అయిన తన ముఖాన్ని పైకెత్తి, చంద్రబింబాల్లా వెలిగి పోతూన్న కళ్ల మండి కన్నీరు కారుస్తూ లక్ష్మి మౌన ముద్రలో వుండిపోయింది.

అంతకు ఒక నిమిషం పూర్వమే లోపటి నుంచి వచ్చి అక్కడనుంచున్న తల్లి డాక్టరు వేసిన ప్రశ్నకు సమాధానంగా నిజస్థితి చెప్పింది.

డాక్టరు గుండె కొట్టుకున్నాడు ఆ అసాధారణ వ్యవహారానికి.

రచన
శ్రీ అంగర వెంకటు సత్యనారాయణరావు

'ఏమైనా అది రక్త సంబంధం అమ్మా! నిండు మనుష్యులోంచి వచ్చిన జాగ ప్రవాహం! అవధులూ విరక్తులూ వుండవు!!' అంటూ డాక్టరు లక్ష్మి దిక్కు చూసి 'నయమవుతుంది అమ్మాయా! నీమామయ్యకి వేగంలోనే నయమవుతుంది' అన్నాడు లేని ధైర్యాన్ని ప్రకటిస్తూ.

ఉచ్ఛ్వాసనిశ్వాసాలు బంధించుకున్న లక్ష్మి ఒక్కసారి వూపిరి తీసింది!!

అమృత హృదయుల ఆశావలితంగా ప్రకాశం మరి వారం రోజులలో జనలోకంలో పడ్డాడు.

ప్రకాశం స్వతహాగా చాలా దుడుకు స్వభావం గలవాడు. పైగా చిన్నప్పటి నుంచి తనిన కట్టు బాటు; శిక్షణ లేక మరీ దుండగీడుయి పోయేడు.

పడుచుతనాన్నప్పుడు స్కూళ్లలో చానాఅల్లర్లూ చేస్తూ తొలి మాటరిగా తిరిగి ప్రకాశం చదువుకి వూతతోనే స్వస్తి చెప్పేడు. తల్లిని వేధించుకు తిని వున్న దానిలో చాలావరకు తగలేసేడు.

జబ్బు మర్దిన కొద్ది కాలానికే దేశాలు ఏతో అభిప్రాయంతో ప్రకాశం ఎవరికీ తెలియకుండా ఒకనాడు వరారీ అయేడు.

ఎంత దుర్మార్గుడు, అప్రయోజకుడు అయి నప్పటికీ కొడుకు కోసం ఆతల్లి ఎంతగానో బాధ పడింది. ఆతని జాడలు తెలుసుకోవేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసి, ప్రయోజనం లేక చివరికి పూరుకొని, దిక్కు మాలిన లక్ష్మినే తనకు ఏకైక ఆధారంగా చేసుకొని, తృప్తిపడి జీవితంలోని బాధను దిగమింగుకుంది.

సుమారు పది సంవత్సరాలపాటు దేశాటనం చేసి, ఎక్కడెక్కడో ఏవేవో వుద్యోగాలు చేసేడు ప్రకాశం. మంచి చెడ్డ, న్యాయం అన్యాయం అనే వివక్షతలేకుండా బందిపోటులూ ప్రవర్తించి దుర్మార్గపు ఆలోచనలూ చేస్తూనూ చేసి ఆతను చాలా డబ్బు సంపాదించేడు.

దురభ్యాసాల క్రింద ఎంత డబ్బు తగలేసినా యింకా ఆతని దగ్గర కొంతమిగిలింది. ఉన్న దానితో జన్మ స్థలంలో వెంగ బెట్టాలని తిరిగి యిల్లు చేరు కున్నాడు.

దిక్కు మాలిన సమయాల్లో వున్న ఆతల్లి, లక్ష్మి ప్రకాశం రాకకు ఎంతో పొంగి పోయేరు. కాని ఆతని ప్రవర్తనవల్ల వాళ్లకి బాధమాత్రం తప్పలేదు.

ప్రకాశం దుర్మార్గానికి మారు పూటాడ్డాడు లేక ఆ యిద్దరూ ఏదోలా కాలక్షేపం చేస్తూండే వారు. పోనీ ఆ విధంగానైనా రోజులు గడిపే కొంతలో కొంత మేలుగానే వుండేది.

కాని కాలం ఆవిధంగా గడవ లేక పోయింది.

ఆనేక రాత్రి ఎనిమిదైంది. రోజుమామూలుగానే ప్రకాశం యింట్లో ఏదో పెద్ద గొడవ జరుగుతూంది, అది పరిపాటి కావడంనుంచి యిరుగు పొరుగుల వాళ్ల కొంత వరకూ వూరుకున్నారు కాని అంత కంతకీ గొడవహద్దులు దాటుతూ, మొత్తలూ కింద తేలింది. ఎవరో ఎవర్నో కొడుతూ వున్నట్టు స్పష్టం అయింది.

యింకే ముంది ప్రకాశం దౌష్ట్యంగా దిక్కు మాలిన లక్ష్మిమీద చెయ్యి చేసుకుంటున్నాడు.

ఇరుగు పొరుగుల ఆసామీ లంతా అక్కడ చేరి ఎన్నివిధాలుగానో ప్రకాశాన్ని వారించ ప్రయత్నించేరు. కాని ప్రయోజనం లేక పోయింది. చివరికి ప్రకాశం లక్ష్మిని మెడపట్టి బైటికి గెంటే సేడు.

కాటికి కాళ్లు చాచుకున్న ఆనాడ్డలు పుప్పు పళ్ళుగలు గోలు గోలుమని ఏడుస్తూ 'నాయనా యిది నీకు ధర్మంకాదురా! నీతో కూడా రక్తం పంచుకు పుట్టిన ఆడపిల్లను బిడ్డరా అది నీకే నిర్గుణంగాను అపకారంగాని, బాధ గాని కలిగించ లేదే పైగా నీవు ముందాన్ని పడిపప్పుడు అది చేసిన నీకసి చర్మం చెప్పలు కుట్టించి యిచ్చినా దాని బుణం తీర్చుకో లేవురా! అన్ని విధాలా అధోగతి పాలై తన దురవస్థకి తనతో తనే కుమిలి ఏడుస్తూ యింత కన్న శరణ్యం లేక, మరణే కొండంత ఆశగా, ఒకే ఒక దిక్కుగా నమ్ముకొని పడి వుందిరా. దాన్ని అలా కోడపెట్టడం నీకు ఎంత మాత్రం జయం కాదు నాయనా!

నా మాట విను తండ్రీ!! అని ఎన్ని విధాలు గానో ప్రాధేయపడుతూ చెప్పింది.

పాషాణ హృదయుడైన ప్రకాశం నుండిపడ్డాడు. 'యిష్టమైతే వుండు — లేకుంటే నువ్వు కూడా దానితో ఎక్కడికైనా పో!' అని ఒక్కసవరుకసిరేడు.

అన్ని విధాలా దిక్కు మాలిన దై పోయిన లక్ష్మి తన నిరాశా జీవితాన్ని అన్ని కుటుంబాలా నెత్తిన పెట్టుకొని, ఆర్తి పూట నిశ్శబ్దం దరిద్ర ప్రపంచంలోకి అడుగుపెట్టింది. ఎక్కడికి పోవడమో, ఏంచెయ్యడమో తెలియకుండానే!!

లక్ష్మి కదిలి పోగానే తెరిచిన వెట్టులా కూలి నుంచాన్ని పడ్డది ఆవృద్ధురాలు!!

శని విరగడైందనుకున్నారు ప్రకాశం!!

ఆతల్లి మంచాన పడి మరి లేవనే లేవ లేదు!!

ఏకాకిలా వున్న ప్రకాశం దుర్మార్గ ప్రపంచంలో నీచవర్తనాధిపత్యం చెలాయిస్తూ, పితార్జితాన్నీ, లక్ష్మి జీవితాన్ని కార్చిచ్చులో పడేసి గుంగా కున్న దాన్ని, పది సంవత్సరాలవరకూ దౌష్ట్యపు పురస్కారంగా ప్రవర్తించి సంపాదించిన అన్నిటి నీ వెన్నెల్లో పెంకుల్లా ఖర్చు చేస్తూ, కాలక్షేపం చేసేడు.

చివరికి అంతా అయిపోయి అయింది. రోడి మాదిరిగా తిరిగి ప్రజలను మోసం చేసి కొంత కాలం దొంగ గౌరవాన్ని అభినయించి, చెయ్యి కూడని అన్యాయాలు చేసి కొంతకాలం కాలక్షేపం చేసేడు.

చివరికి తన దుర్మార్గపు ప్రవర్తనలో ఒక ఘోరం చేసి, [illegible] పోయి, [illegible] పడిపోయేడు. [illegible] పోట పుండుమీద [illegible] తిరిగేడు.



ఇటీవల రాజమహేంద్రవరంలో వి. టి. హైస్కూలు పూర్వ విద్యార్థుల సంఘ వార్షికోత్సవ సందర్భంలో తీయబడిన ఛాయా చిత్రం

★★ అంబర్ చరఖ
—ద్వితీయపర్వ ప్రణాళికలో దాని ప్రాధాన్యం

స్వోదయ సిద్ధాంతకర్త, మనం సాధించ దలచుకొన్న ప్రతి భారతీయుని అభివృద్ధి దృష్ట్యా కార్యే కమిటీవారు ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో కుటీర, చిన్నతరగతి పరిశ్రమల పురోభివృద్ధికిగాను ప్రభుత్వంవారు తీసుకోనుంటున్న సిన్నాగరాతకను గురించి సూచన చేసిన విషయం అందరికు తెలిసినదే. 1955 ఆగస్టు నెలలో వివిధరాష్ట్ర బిడ్డరు, కుటీర పరిశ్రమల ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు పూనాలో సమావేశ మైనప్పుడు వారు బిడ్డరు అభివృద్ధికొరకు 25 లక్షల అంబర్ చరఖాలు అందినా వేసిన పథకంగా ప్లానింగ్ కమిషన్ కార్యే కమిటీని నియమిస్తూ, వివిధ బోర్డులు తయారుచేసిన అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయపరచి కుటీర, చిన్న తరగతి పరిశ్రమల అభివృద్ధికి గాను కార్యక్రమాలను తయారుచేయవలసి నదిగా కోరినది.

పడకుట మొదలుగా గల పరిశ్రమలలో విప్లవాత్మక మార్పులను తీసుకరాగల అంబర్ చరఖాను కార్యే కమిటీవారు సిఫారసు చేశారు. ఈ సందర్భంలో అంబర్ చరఖా చరిత్రను క్లుప్తంగా చెబుతున్నాను:

1923 లో గాంధీజీ 5,000 రూపాయలు బహుమతి ప్రకటించినది మొదలు అధికోత్పత్తికి ఉపయోగపడు నాణ్యమైన 150 రూపాయలకు మించని చౌక చరఖాకొరకు సరిగ్గాదనల ఆరంభమయి అంబరుచరఖా మొదట 1949 లో తయారనబడినప్పుడు ఏదో కొద్ది కన్నారు భాగములు తప్ప మిగతవన్నీ లోహంతో తయారుచేయబడివుండెను. తరువాత నిరంతర ప్రయోగాత్మక పరిశోధనగా పల్లెటూర్లలో సులభంగా వడ్రంగులు కలవలో చేయదగునటువంటి మందరూపాయల ఖర్చు కాగల సమానా 1950-51 ప్రాంతములో శ్రీ ఏకాంబరవాదన్, శ్రీ నందలాల్ పటేల్ వనరుతో కనిపెట్టారు. వీరికి తిరువల్వేలిజిల్లా వీరిసేరుకు దానికి అంబరుచరఖా అనిపేరు వచ్చినది. కలపను ముఖ్యపదార్థముగా బిగించి సమానా సులభగ్రాహ్యమయి సందువల్ల స్థానికి వడ్రంగులకు దానిని తయారు చేయుటలో ఏలాటి కష్టమూ లేదు. అంబర్ చరఖా స్థోమతను హెచ్చించుటకు, దానిఖరీదు తగ్గించుటకు ప్రయోగాత్మక ప్రయత్నాలు తరువాత గూడా కొనసాగినవి.

1954 ఏప్రిల్ నెలలో ఢిల్లీలో అఖిలభారత ఖాదీ, కుటీరపరిశ్రమల ప్రదర్శనంలో అంబర్ చరఖా మొట్టమొదట, బహిరంగముగా ప్రదర్శింపబడెను. అదిమొదలు 'సర్వసేవాసంఘ' జరిపిన పరిశోధనల ఫలితంగా పల్లెటూర్లలో ఉపయోగించనగు అధికస్థోమతగల చౌక సమానా తయారు కావడం, దాని ఉత్పత్తిశక్తి, దానిద్వారా తయారుచేయబడిన నూలు నున్నితనమునకరించి ఒక కచ్చితమయిన సమానా నిర్ధారణ జరగడం వరకు అంబరు చరఖాచరిత్ర అని చెప్పవచ్చును.

ఈ అంబరు చరఖాతో పరకడంలో పెద్ద నేర్పరితనం ఏమీ అవసరం లేదు మామూలు చరఖావలె ఒక కదురు కాక దీనిలో నాలుగు కదుళ్ళు ఉండును దీని పొడవు 21 అంగుళములు వెడల్పు 16 అంగుళములు, ఎత్తు 21 అంగుళములు, 28 పౌనులు బరువుగలిగి ఉండును. నాలుగు కదురు రింగులు, 5 రోలర్లు, 2 గియర్ పీర్స్, హార్ పిన్స్, బ్రాపెలర్లు, స్ప్రింగులు దీనిలోని ఇనుపభాగములు. దీనితో రోజూలో 8 గంటలు పనిచేసినచో 20 నంబరు చిలపలు 18 తయారుచేయవచ్చును. క్రింది పట్టిక వివిధ రకముల వత్తి నుపయోగించి తయారుచేయ దగు నూలు నెంబరును సూచించును.

వత్తి	కాలం (గంటలలో)	నెం.	చిలపలు
నుర్రి	6 గం.	19	24
తెరెలా	10 గం.	23	25
రొసియా	8½ గం.	18 8	22 5

ధనాయి మోకియా, తెల్పి, అంబరుచరఖా పెట్టులోని ఇతర సహాయక పరికరములు.

"సర్వసేవాసంఘ" నమరించి ఖాదీబోర్డు ద్వితీయ ఎనిమిదవర్ష ప్రణాళికలో ఖాదీ అభివృద్ధి కార్యక్రమములో 'అంబరు చరఖాను' పెద్ద మొత్తంగా ప్రవేశపెట్ట నిశ్చయించబడినది. ఈ నిర్ణయం ప్రకారం 1500 మిలియన్లు బట్ట చేసేటమగ్గాలపై మామూలుకంటె అధికంగా తయారు కావలసియున్నప్పుడు ఆ నూలు అవసరమును పడికిన నూలుతోనే తీర్చవలసి వున్నది. కార్యక్రమం ప్రకారం మొదట 17 నుండి 18 లక్షల చరఖాలు 1500 మిలియన్ల బట్టకు అవసరమగు నూలు ఉత్పత్తికి అవసరమగునట్లు అందనా వేయబడినప్పుడే తరువాత ఆ సంఖ్య 25 లక్షలకు పెంచబడినది.

శిక్షణ పథకాయములు:—చేనేతకు అంబరు చరఖాపై తయారు అయిన నూలు ఎంతవరకు సరిపడునన్న విషయం తెలిసి కొనుటకు ప్రభుత్వంవారు సుమారు 20,38 000

రచన
శ్రీ యం. బి. శౌరి

బడ్జెగాల ఒక పైలటు స్కీమును ఖాదీ బోర్డువారి సలహాపై ప్రవేశపెట్టారు. దీని ప్రకారం 15 విద్యాలయాలు స్థాపింపబడి, వివిధ ప్రాంతాలలో 100 పరిశ్రమాలయాలు నడుపుటకు అవసరమగు 400 శిక్షకులకు 5 వారములపాటు శిక్షణ గరపుటకు పూనుకొన్న ఫలితంగా, నిర్ధయకాలమగు 1955 డిసెంబరు నాటికి 100 కంటె ఎక్కువగా, అనగా, 110 పరిశ్రమాలయాలు పని ప్రారంభించినవి. ప్రస్తుతం ఈ విద్యాలయములు ఇతరులకు శిక్షణ గరుపుటకు వీని యోగ పడుచున్నవి. ప్రతి పరిశ్రమాలయం అంబరు చరఖా దానిని వివిధ భాగములను గురించిన ప్రాథమిక శిక్షణ కేంద్రంగాను ఉత్పత్తి కేంద్రంగాను పనిచేయును ఒక్కొక్క దానికి 60 చరఖాలు ఇవ్వబడును. ఒక్కొక్క చరఖా పద ఇద్దరు పని నేర్చుకొందరు. సుమారు 150 మంది కార్మికులకు శిక్షణ ఇవ్వబడును ప్రతి కార్మికునికి అతని రోజు కూలిగాక శిక్షణకాలంలో 30 రూపాయలు పైపెంచు ఇవ్వబడును.

ఈ కార్యక్రమాలను నడుపుటకు స్థాపింపబడనలసిన ఆశ్రమము, ఆహమ్మదాబాదు, బిల్లీమోర, నాసిక్, వార్ధా, హుబ్లీలలో ఐదు స్థాపింపబడినవి. 1956 మార్చి 31 కార్యక్రమ అంత్యమ తేదీ. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో అంబరు చరఖా ప్రాధాన్యతను గురించి ప్రభుత్వం యోచిస్తున్నది.

వివిధ అభిప్రాయాలు

అంబర్ చరఖా చేనేత కార్మికులకు సులభం గాను, చౌకగాను నూలు ఉత్పత్తిచేయుట ద్వారా అది 'పారికి 'సర్వరోగ నివారిణి' లాంటిదని అధిక సంఖ్యాకుల వుద్దేశ్య మయి నప్పటికీ, దానిని ప్రవేశపెట్టుటలో అభిప్రాయ భేదాలు కలవారు లేకపోలేదు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేనేత పరిశ్రమవారు తలపెట్టిన అధిక వస్త్రోత్పత్తి దృష్ట్యా అంబర్ చరఖా అనువైనది, చౌక అయినది గాదని, తత్ఫలితంగా ప్రభుత్వం సబ్సిడీలు పెద్ద మొత్తాలలో ఇవ్వవలసిన అవసరత కలుగునని, అలా యివ్వడం ఆర్థిక దృష్ట్యా మంచిది కాదని కొందరి వాదం, బాబే మిల్లు ఓనర్సు అసోసియేషన్ చెయిర్మన్ సోమనిగారు మొదలైనవారి ఉద్దేశ మిట్టిదే గత 16 వ తేదీన ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ పెద్ద మొత్తాలలో సబ్సిడీలు ఇవ్వడం దేశ శ్రేయస్సు దృష్ట్యా తగునా అన్న సందేహాన్ని వ్యక్తపరచి వున్నారు. ఈ విధమైన అభిప్రాయ భేదాల వల్ల ద్వితీయ ప్రణాళికా కాలంలో అంబరు చరఖా ప్రాముఖ్యత, నూలు మిల్లులపై ఆధారపడి వుండే లేక, ప్రస్తుతం పరస్పర విరుద్ధ సమస్యలయినవి.

సమస్యా పరిష్కారం

ఇటీవల అఖిలభారత చేనేతవారు తయారు చేసిన సంఖ్యా పటిక ప్రకారం ప్రతి నూలుపై ఆధారపడి ఎవిచేయు మగ్గముల సంఖ్య సుమారు 25 లక్షలు. మగ్గములు రోజూకు 8 గజముల చొప్పున ప్రతి మగ్గమునకు తయారగు

ఇంటి కొక అంబర్ చరఖా

తమిళనాడు పర్యటనలో ఆచార్య భావే నూతన నినాదం

మద్రాసు, మే 11—ఈ నెల 13 వ తేదీ నుంచి తమిళనాడులో పర్యటన సాగించనున్న ఆచార్య వినోబాభావే తన ఉద్యమాని కొక నూతన నినాదం చేర్చనున్నారు. "భూములు లేని పేదలకు ఇతోధికంగా భూములు", "ప్రతి పేద ఇంటి కొక అంబర్ చరఖా" అనేదే ఈ నినాదం.

పనుకొన్నచో (సంవత్సరములో 300 రోజాలు పనిచేసినచో) కనీసం 3,600 మిలియన్ గజముల బట్ట సంవత్సరంలో తయారు చేయగల శక్తిస్థోమతలు మన చేనేత మగ్గాలకు గలవు. 1954 సంవత్సరంలో 1500 మిలియన్ గజముల బట్ట చేనేత మగ్గాలపై తయారయినట్లు అందనా వేయబడినది, దీనిని బట్టి దేశంలో చేనేత మగ్గాలవారు అనుభవిస్తున్న విరుద్ధోగ సమస్య యొక్క తీవ్రత అర్థం చేసికొనవచ్చును ఆ పని చేసే మగ్గాలు కూడా సంవత్సరంలో 200 రోజులు మాత్రమే పని చేయగలుగుచున్నవి. దేశం మొత్తం మీద 2.5 మిలియన్ల చేనేత మగ్గాలకు సుమారు 800 మిలియన్ పౌనుల నూలు అవసరమౌతుంది గా 1950, 51, 52 సంవత్సరాలలో వరుసగా 204, 282, 348 మిలియన్ పౌనుల నూలు మాత్రమే లభ్యమయినది. కాబట్టి చేనేత మగ్గాలకు అవసరమగు దానిలో సుమారు మూడవ వంతు మాత్రమే లభ్యమగుచున్నది. చేనేతపరిశ్రమ తనకు కావలసిన నూలుకు మిల్లులపై ఆధారపడవలసినందువల్ల కలిగిన నష్టం ఎంతో దీనివిబట్టి గ్రహింపనగును. 1922 నుండి 1953 వరకు మిల్లు నూలు ఉత్పత్తి సుమారు 700 నుండి 1500 వందల మిలియన్ల పౌనుల వరకు అభివృద్ధి నొందినప్పటికీ, మిల్లులబట్టల కొరకు మనదేశంలో ఉపయోగించగా, ఎగుమతులు వినియోగించగా, చేనేతవారికి మిగిలింది 3 వ వంతు మాత్రమే.

దేశంలో చేనేత మగ్గాలు శేంద్రీకరింపబడి లేవు. కాబట్టి వారికి అవసరమగు నూలు చౌకగా సులభంగా దొరికేటట్లు చేయవలసి నంతే నూలు ఉత్పత్తి స్థానికంగా జరిగేటట్లు చూడవలెను. దీనిని సాధించుటకు అంబరు చరఖా 'బ్రహ్మాస్త్రము' వంటిది.

అంబరుచరఖా నిరుద్యోగ, తక్కువ వేతనాల సమస్యలను ఎదుర్కొనుటలో చిరకాల వైద్యం లాంటిది. దీనితో రోజుకు కనీసం 12 అణాలు సంపాదింపవచ్చును. 12 వ నెంబరు నుండి 40 వ నెంబరు వరకు దీనితో నూలు తీయవచ్చును, కాబట్టి సున్నితమైన చేనేత బట్టల తయారికై గూడ తోడ్పడగలదు. దీని ధర రు. 100/- రూపాయలు కాబట్టి వ్యక్తిగతంగా కాని, గ్రూప్ వారిగా గాని దీనిని సంపాదించి పనిచేయవచ్చును. పల్లెదేశంలో వ్యవసాయ వర్గంవారు సంవత్సరంలో 3 నెలల నుండి 4 నెలల వరకు పనిపాటులు లేనివారు కాబట్టి, దీనిని సహాయ పరిశ్రమగా వారు వినియోగించవచ్చును.

తరువాత సబ్సిడీ విషయం ఆలోచిస్తే మన దేశంలోని భారీ పరిశ్రమలు గూడ విదేశ పోటీకొరకు ప్రభుత్వ రక్షణను పొందినవే. ప్రభుత్వం, ప్రజలు పై మిల్లు పరిశ్రమలవల్ల చూపిన శ్రద్ధ ఆదరణే ఖాదీ ఉత్పత్తికు కారణ మన్నమాట మరుగునికి ఏ పరిశ్రమయినప్పటికీ ప్రభుత్వ సహకారం ప్రజల ఆదరణ లేనిది అభివృద్ధి కానేరదు. అయినప్పుడు అంబరు చరఖా విషయంలో గూడ అదే చెప్పవలసి వుంటుంది. అందువల్ల ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వం బట్టి పరిశ్రమకు మిల్లులలో పోటీకై తగిన రక్షణను, సహాయాన్ని చేయుట నిధిగా పాటించవలసినదేగాని శేషలం అక్కర

(మిగతా 5 వ కాలంలో)

* ఎక్కువ కాంతితో మేలిరకం రిఫ్లెక్టర్
** మన్నిక గలిగిన నమ్మకమైన స్విచ్
*** విడి భాగాలు పుష్కలంగా దొరకును
**** ఈ ధరలో ప్రపంచంలోని ఉత్తమమైనవాటితో సమానమైనది

GREAT EASTERN ELECTROPLATERS LIMITED, ALLAHABAD

డిస్ట్రిబ్యూటర్లు:
ఈస్టర్న్ ఎజన్సీస్, 49, బందరు వీధి, మద్రాసు-1.

కోతి మార్కు నల్ల పళ్ళపొడి
స్థాపితము 1911

కోతి మార్కు నల్ల పళ్ళపొడి వాడిన యెడల పళ్ళు శుభ్రముగానుండును. నిండు శ్రేయస్సు నాకర పదార్థములు సరిపడిన పాళ్ళలో కలపబడినది. అందులో పసుపొడి మొదలగు క్రిమినాశక పదార్థములు కొలగించును పళ్ళ కొక్కెరను పారగొట్టును. ఎటువంటి పళ్ళ జబ్బులకు నది పనిచేయును వాడిన యెడల వెంటనే నయమవును.
కోతి మార్కు నల్ల పళ్ళపొడి
నోగి కంపెని,
బొంబాయి-4.

హైదరాబాద్ బ్రాంచి: గుల్జార్ బజార్ సెంట్రల్ బ్రాంచి ఆఫ్ ఇండియాకు ఎదురుగా హైదరాబాద్ (దక్కన్).

బ్రౌనీ 'క్రెస్ట్' కెమేరా రు. 29/8 ఫ్లాషహోల్డర్ రు. 29/- తీసుకు వెళ్లబడు కేసు రు. 6/4



ఈ బ్రౌనీ 'క్రెస్ట్' కెమేరాతో చిత్రములు తీస్తే అవి చక్కగా వస్తాయని మీరు నమ్మవచ్చును. దీనిని వాడుట ఎంత సులభమంటే, స్పష్టమైన లెన్సు మాదిరి వ్యూ ఫైండర్‌లో చూచి, దృశ్యమును గురిచూసి, మీట నొక్కితే చాలును!

ప్రేరితో నొక్కి దివ్యమైన పోర్ట్రయిట్ లు తీయుటకు లెన్సు వరి చేసుకోవడము లేక రమణీయమైన లయిటి దృశ్యమునకు ఫిల్టర్ జత చేయడము కాని చేయవచ్చును. 'క్రెస్ట్' కెమేరాతో 'కోడక్' ఫ్లాషహోల్డర్ జతచేసి తేజోవంతమైన స్నేపులు తీయవచ్చును. కనుక చీకటి పడిన తరువాత కూడ మీ యింటిలోనే అద్భుతమైన కుటుంబ చిత్రములు తీయవచ్చును!

ఈ కెమేరా ఎక్కువ పొదుపు చేకూరుస్తుంది—'కోడక్' 120 ఫిల్మ్ ప్రతి కోటు మీద ఎన్నెండు పెద్ద స్నేపులు మీరు తీయవచ్చును. మీ కోడక్ డీలరుని అడగండి. అనేక రకముల సుందరమైన 'కోడక్' కెమేరాలలో మీరు ఎంచుకొనుటకు అతను సహాయపడును.

'బ్రౌనీ' 127 కెమేరా
ఇది వారుందరు ఎంతో సులభమైనది, అన్నిటి లోకి రక్షకం! మీరు పెద్ద, స్పష్టమైన వ్యూఫైండర్‌లో దృశ్యమందు లక్ష్యముంచి మీట నొక్కితే చాలును .. .. రు. 17/8
కాన్వాసు కేసు .. .. రు. 3/4

కోడక్ 'డ్యూవాస్లైక్స్' II కెమేరా
ఈ అందమైన కెమేరా ఆకర్షణీయమైన క్రొత్త డిజైనుతో, వాడుటకు సులువు. ఎమ్మెకముగా పని చేయునట్లు చేయబడినది. మీరు పెద్ద వ్యూఫైండర్‌లో దృశ్యమందు లక్ష్యముంచి మీట నొక్కితే చాలును. ఇంటిలో చిత్రములు తీయుటకు 'కోడక్' ఫ్లాష్‌హోల్డర్ జత చేయండి. రు. 5/-
కేసు రు. 12/- ఫ్లాషహోల్డర్ రు. 22/12





సిక్స్-20 'బ్రౌనీ' కెమేరాలు
ఈ జన ప్రియమైన కెమేరాలతో చక్కగా, స్పష్టమైన చిత్రములు తీయవచ్చును. మోడలు 'డి'లో క్లోజ్-అప్ లెన్సు లేనిదే తప్ప మోడలు 'ఇ' మరియు 'ఎఫ్'లలో క్లోజ్-అప్ లెన్సులు మరియు బయట స్నేపిషాట్లు తీయుటకు రంగు పిల్టర్లు కలవు.
మోడలు 'సి' రు. 24/- మోడలు 'ఇ'* రు. 34/-
మోడలు 'డి'* రు. 29/- మోడలు 'ఎఫ్'* రు. 36/8
*ఫ్లాషహోల్డర్ రు. 29/-



'బ్రౌనీ' రిఫ్లెక్స్ కెమేరా
ఈ బహు ప్రియమైన రిఫ్లెక్స్ మోడలులో దాని పెద్ద వ్యూఫైండర్ ఉంది. దీనితో సరిచేయ రమణీయ లేవు. ఉపరితే దృశ్యమందు లక్ష్యముంచి మీట నొక్కడమే. ఇంటిలో చిత్రములు తీయుటకు ఒక 'కోడక్' ఫ్లాష్ హోల్డరు జత చేయాలి.
కేసుతో సహా రు. 45/-
ఫ్లాషహోల్డర్ రు. 29/-

ధరలలో అమ్మకపు పన్ను చేర్చబడలేదు.

కోడక్ లిమిటెడ
(ఇంగ్లండులో స్థాపితం. కంపెనీ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ)
బొంబాయి - కలకత్తా - న్యూఢిల్లీ - మద్రాసు